**USA అధ్యక్షుడితో సంభాషించిన ప్రధాన మంత్రి**

డిసెంబర్ 11, 2025

ప్రధానమంత్రి, శ్రీ నరేంద్ర మోదీ, ఈ రోజు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అధ్యక్షుడు, గౌరవనీయులైన శ్రీ డొనాల్డ్ ట్రంప్‌తో సంభాషించారు.

భారతదేశం-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలలో స్థిరమైన పురోగతిని గురించి ఇరువురు నేతలు సమీక్షించారు మరియు కీలక ప్రాంతీయ మరియు ప్రపంచ అభివృద్ధి అంశాల పై పరస్పర అభిప్రాయాలను పంచుకున్నారు.

ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును కొనసాగించడానికి భారత్, అమెరికా కలిసి పనిచేస్తాయని ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ పునరుద్ఘాటించారు.

X లో ఒక పోస్ట్‌లో, శ్రీ మోదీ ఇలా పేర్కొన్నారు:

"అధ్యక్షుడు ట్రంప్‌తో ఎంతో ఆత్మీయమైన మరియు ఆసక్తికర సంభాషణ జరిగింది. మేము మా ద్వైపాక్షిక సంబంధాలలో పురోగతిని సమీక్షించాము మరియు ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అభివృద్ధి అంశాల పై చర్చించాము. ప్రపంచ శాంతి, స్థిరత్వం మరియు శ్రేయస్సు కోసం భారతదేశం మరియు U.S. కలిసి పనిచేస్తాయి.

@realDonaldTrump

@POTUS"

న్యూఢిల్లీ

డిసెంబర్ 11, 2025